
## మొట్టమొదటి మహిళా బస్ డిపో



న్యూ ఢిల్లీ , నవంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) : దేశంలోనే మొట్టమొదటి మహిళా బస్ డిపో ప్రారంభమైంది. ఢిల్లీలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి కైలాశ్ గహ్లోత్ దీన్ని ఈరోజు ప్రారంభించారు. సరోజిని నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ డిపోలో పూర్తి స్థాయిలో మహిళ సిబ్బంది పనిచేయనున్నారు. ఈ డిపోకు సఖి డిపో అనే పేరు కూడా పెట్టారు. డిపో మెనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అందరూ కూడా మహిళలే. ఇందుకోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని పేర్కొన్నారు. అయితే అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలో కూడా తమ హక్కులను పొందాలనే ఆలోచనతోనే ఈ డిపోను ప్రారంభించామని మంత్రి తెలిపారు.



ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి.వి.వెన్నెల (గద్దర్ కూతురు)ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



కల్వకుర్తి, నవంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కల్వకుర్తి మండల పరిధిలోని గుంటూరు గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు బ్లూ కోల్ట్ సిబ్బంది శనివారం ఉదయం తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా తుమ్మల భగవంతు (రెసిడెంట్ ఆఫ్ గుండూరు), తన ట్రాక్టర్లో ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుబడినాడు. అతడిని కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ



ఇబ్రహీంపట్నం నవంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)

స్వామి యే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆదిభట్ల లో మార్మోగింది అధీభట్ల మున్సిపాలిటీ మాజీ వై స్ చైర్పరస్ కోరె కలమ్మ జంగయ్య ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది మహా పడిపూజ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం, స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వివాహ ఆహ్వానం అందజేసిన ఉప్పల వెంకటేష్




హైదరాబాద్, నవంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని విఎంఆర్ కన్వెన్షన్‌లో జరగనున్న తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ వివాహ మహోత్సవానికి రావలసిందిగా, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌గారిని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, కేసీఆర్‌కి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# గతంలోగా బస్సులను పునరుద్ధరించండి.

-విద్యార్థులను ఉద్యోగులను సకాలంలో చేరవేయండి
-పాత కొత్త బస్టాండుల్లో సౌకర్యాలు పునరుద్ధరించాలి
-వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాం



వనపర్తి నవంబర్ 16 (నీలగిరి ఎక్స ప్రెస్):

గతంలో లాగా కరోనా ముందు నడుస్తున్న అన్ని బస్సులను పునరుద్ధరించాలని, విద్యార్థులను ఉద్యోగులను సకాలంలో వారి విధులకు చేరవేసే విధంగా బస్సులు నడపాలని,పాత బస్టాండ్ను ప్రయాణికులకు వాడుకునే విధంగా సౌకర్యాలు కలిగించాలని కొత్త బస్టాండ్ లో నిర్మించిన స్లోబ్ కాంప్లెక్స్ ను త్వరగా ఉపయోగంలోకి తీసుకురావాలని శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ కు బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం వినతి పత్రం అందజేశారు. 8:20 గంటల నిమిషాలకు వనపర్తి నుండి కల్వరాల కు బయలుదేరే బస్సు పునరుద్ధరణ,జేఎన్టీయూ కాలేజీ దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేయించడం గురించి, ఉచిత బస్సుల పెంపు గురించి వనపర్తి నుండి మెట్టుపల్లి, దేవజీపల్లె, దొండాయపల్లి, మాదాపురం, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరేది కరోనా అనంతరం ఆ బస్సును రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, 50విద్యార్థులు,30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి విధులకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులా గురిఅవుతున్నారు. కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్దరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చినట్లుగానే తెలిపారు. పాత బస్టాండ్ అభివృద్ధిలోకి తీసుకురావాలని. వనపర్తి ఆర్ టిసి బస్టాండ్ లో నూతన నిర్మించిన ముత్రశాలలను వీలైనంత తొందరగా ప్రారంభోత్సవం చెయ్యాలి. విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చెయ్యాలి. ప్రయాణికులు వేచి ఉండడానికి బెంచీలు ఏర్పాటుచేయాలి. ప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలి. పసిపిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చెయ్యాలి. గ్రామిన స్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళ లు బస్సు కోసం వేచి ఉన్న కూడా బస్సు అపకుండా వెళ్తున్నారు దీని కారణంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జేఎన్టీయూ కాలేజీ దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేసి అన్నీ నాగర్ కర్నూల్ బస్సులు ఆపాలి వనపర్తి డిపో నుండి తిరుపతి కి బస్సు పున ప్రారంభం వెంటనే చేయాలి. ఈ పై సమస్యను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరపున డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వాటిలో ఆయన వెంట బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, వనపర్తి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ,కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ ,వనపర్తి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, వనపర్తి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, కృష్ణ గౌడ్ ,వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్,నవీన్ చారి, అరవింద్,వనపర్తి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము ,పికిలి వెంకటేష్, బిజెపి పట్టణ కార్యదర్శి కడమంచి శివ, బిజెపి సీనియర్ నాయకులు బోడ్డుపల్లి కొండన్న ,రాములు, SC మోర్చా జిల్లా నాయకులు నరసింహ మహిళా జిల్లా మోర్చా ఉపాధ్యక్షురాలు కవిత, బిజెపి నాయకులు రాఘవేందర్,అంజి, వనపర్తి మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు కవిత తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ కు జగత్ పల్లి భువనేశ్వరి ఎంపిక



పెద్దమందడి నవంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని భువనేశ్వరి డిసెంబర్ నెలలో హర్యానాలో పంచకుల జాతీయస్థాయి లో జరగబోయే సైన్స్ ఫెయిర్ కు శనివారం ఎన్నికయింది. గత మూడు నెలల కిందట దక్షిణ భారత దేశ సైన్స్ ఫెయిర్ ను విజయవాడలో నిర్వహించారు. జగత్ పల్లి గ్రామానికి చెందిన భువనేశ్వరి అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ సైన్స్ పేర్ లో కాస్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ పై ప్రదర్శించి తన ప్రతిభను చాటడంతో జాతీయ స్థాయికి ఎంపికైందని, 16 నుండి 21 వరకు జరిగేజాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో తన ప్రతిభను చాటాలని,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ చిన్నారిని ప్రోత్సహించిన గైడ్ టీచర్ జ్యోతిర్మయికి ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులుఅభినందించారు అదేవిధంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు కు కలెక్టరు ఆదర్శ్ సురభి అభినందనలు తెలిపినట్లు డి ఎస్ ఓ శ్రీనివాసులు తెలిపారు.

## పట్టణంలోని పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



వనపర్తి నవంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డిఈరోజు పలువురు బి.ఆర్.ఎస్ నాయకుల,ప్రముఖుల వివాహ వేడుకలలో పాల్గొన్నారు. చీర్లచంద్రయ్య కుమార్తె,కుర్వ.శ్రీను కుమార్తె,ఆర్. ఐ మధు కుమార్తె,పటేల్.సురేందర్ కుమార్తె,నాగబంది.వెంకటరమణ కుమార్తెల ప్రతానం కార్యక్రమములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట గట్టుయాదవ్,పి.రమేష్ గౌడ్,మాణిక్యం, కౌన్సిలర్స్ బండారు,కృష్ణ,నాగన్న యాదవ్, స్టార్,రహీమ్,మహేశ్వర్ రెడ్డి, దేవార్ల,నరసింహ, నందిమల్ల అశోక్,రమేష్లు,విష్ణ సాగర్,చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి బృందం రాజీనామా




హైదరాబాద్ నవంబర్ 16 (నీలగిరి ఎక్స ప్రెస్):

చంటి ముదిరాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి,సూర స్రవంతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,మల్లం వెంకటేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గుండెల రాయుడు,రాష్ట్ర కార్యదర్శి సాధబోయిన రాజువరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు,అంతటి అజయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి,దయ్యాల ప్రణయ్ కుమార్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాదాపు గత రెండు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో కొనసాగుతున్నాను. కొన్ని అనివార్య మరియు వ్యక్తిగత కారణాల దృశ్యా మేము సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని వీడాలని నిర్ణయించుకున్నాను. మా రాజీనామా లేఖను అధ్యక్షులకు పంపినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో మాకు సహకరించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ గౌడ్, బొమ్మరగోని ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కృతజ్ఞతలు

-డాక్టర్ బాలకిష్టయ్య కుమార్తె ఎంగంపల్లి ఉదయ్ శ్రీ



వనపర్తి నవంబర్ 16 (నీలగిరి ఎక్సప్రెస్):

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాబా మందిరంలో డాక్టర్ బాలకృష్ణయ్య శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ముగింపు సమావేశానికి హాజరైన డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె ఎంగం పల్లి ఉదయ్ శ్రీ మాట్లాడు తాను ఫోన్ చేసిన వెంటనే స్పందించి నేనున్నానమ్మా అని గత సంవత్సరంక్రితం పాడైనటువంటి బాలకృష్ణయ్య విగ్రహాన్ని పునర్నిర్మించి, పూలమాలతో అందంగా రంగులు వేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు.

శ్రీమతి అంజనీ బాలకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎంగం పల్లిఉదయశ్రీ అన్నారు, నాన్నగారి సేవలను గుర్తించి ఆలోపతి, హోమియోపతి వైద్యులు ఎందరో డా"బాలకృష్ణ ట్రస్టుకు సేవలందిస్తున్నారని మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహణలకు వనపర్తి మున్సిపాలిటీ బృందం చాలా చక్కగా సహాయ సహకారాలు అందించారని వీరందరి సహాయం డాక్టర్ బాలకృష్ణయ్య ప్రజా మనిషి అనడానికి నిదర్శనమని ఆమె అన్నారు.

